జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
కామారెడ్డి
సోమవారం 27 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పోలీసులకు పురస్కార ప్రదానం

**రాజంపేట, జనవరి 26 (ప్రజా జ్యోతి)** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజంపేట పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ఎస్ఐ పుష్పరాజ్, హెడ్ కానిస్టేబుల్ సంజీవులు అతి ఉత్తమ సేవల కోసం ఘన సత్కారం పొందారు. ఈ వేడుకలు రాజంపేటలో స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ అఘువన్, జిల్లా ఎస్పీ సింధు శర్మ, కామారెడ్డి ఎస్పీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పోలీసుల సేవలను గుర్తిస్తూ, వారి కృషిని ప్రశంసిస్తూ ఈ పురస్కారాలను అందజేశారు. పురస్కార గ్రహీతలు: ఎస్ఐ పుష్పరాజ్: సమాజంలో శాంతి, భద్రతను కాపాడేందుకు అసాధార



## కామారెడ్డిలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

# ఘనంగా నిర్వహణ



రాజంపేట (కామారెడ్డి) జనవరి 26 (ప్రజా జ్యోతి)

జిల్లాలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. తొలుత జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయం, కలెక్టరేట్ ఆవరణల్లో కూడా పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. గౌరవ వందనం, కలెక్టర్ సందేశం: కలెక్టరేట్‌లో జరిగిన ప్రధాన వేడుకలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఆపై కలెక్టర్ జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై తన సందేశాన్ని అందించారు. సాంస్కృతిక కార్యక్ర



## కామారెడ్డి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ



## గూడెం గ్రామంలో అభివృద్ధి పథకాల ప్రారంభం



## విద్యుత్ ఉత్తమ ఏఈకి ప్రశంసా పత్రం అందజేత

### – ప్రశంస పత్రం అందుకుంటున్న ఏఈ లక్ష్మీనరసింహ

రామారెడ్డి జనవరి 26 (ప్రజా జ్యోతి)



రామారెడ్డి మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఏఈగా పనిచేస్తున్న లక్ష్మీ నరసింహ ఉత్తమ విద్యుత్ అధికారిగా జేజనవరి 26 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి స్థానిక ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి, జిల్లా ఉన్నత అధికారులు, పాల్గొన్నారు. రామారెడ్డి మండల గ్రామ ప్రజలు ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకోవడం పై మండల విద్యుత్ శాఖ సిబ్బంది, ప్రజలు, రైతులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## లబ్ధిదారులకు నూతన సంక్షేమ పథకాల ప్రొసిడింగ్ అందజేత





**రామారెడ్డి జనవరి 26 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలలో భాగంగాప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆదివారం కన్నాపూర్ తండాలో నాలుగు పథకాల ప్రొసీడింగ్ లను అందజేశారు. ఆత్మీయ భరోసా 19 మంది లబ్ధిదారులకు, రైతు భరోసా 116 మందికి, రేషన్ కార్డులు 48 మందికి, ఇందిరమ్మ ఇండ్లు 17 మందికి అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు లక్మగౌడ్, రావుఫ్, ప్రవీణ్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అట్టడుగు వర్గాల ను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని ఇందిరమ్మ కాలం నుండి అనుదినం ఈ యొక్కకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని పేదల అభ్యున్నతి కోసం ఒక పాటు పాడుతున్న ప్రభుత్వమని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇచ్చిన హామీలను దశ లవారీగా అమలు చేసి సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ సువర్ణ, ఎంపీడీవో తిరుపతిరెడ్డి, మండల వెటర్నరీ డాక్టర్ రామచందర్, వ్యవసాయ శాఖ అధికారి భాగ్యశ్రీ, ఏపీవో ధర్మారెడ్డి, స్థానిక ఎస్సై నరేష్, ఆర్ ఐ రవి కిరన్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి లక్ష్మా గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాహుఫ్ , పంచాయతీ కార్యదర్శి స్రవంతి, నాయకులు గోవింద నాయక్, మాజీ సర్పంచ్ చందర్ నాయక్, ఉప సర్పంచ్ సర్మన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేత మాజీ సర్పంచ్ గిరెడ్డి మహేందర్ రెడ్డి



**రామారెడ్డి జనవరి 26 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని పోసానిపేట గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామంలో క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది. ఈ యొక్కమ్యాచ్ కి స్పాన్సర్ గా గ్రామ మాజీ సర్పంచ్ గీ రెడ్డి మహేందర్ రెడ్డి జనవరి 26 రిపబ్లిక్ డే దినోత్సవ సందర్భంగా పాఠశాల క్రీడాకారులకు బహుమతిగా క్రికెట్ కిట్ సుమారు పదివేల రూపాయల విలువ గల వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ సాయిలు, సదాశినగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణ, గ్రామ రైతు కమిటీ అధ్యక్షుడు నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బండి బుచ్చయ్య, చాకలి నరేందర్, చాకలి సాయిలు, గాండ్ల ప్రవీణ్, గాండ్ల రవి గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పోలీసులకు పురస్కార ప్రదానం



**రాజంపేట, జనవరి 26 (ప్రజా జ్యోతి)** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజంపేట పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ఎస్ఐ పుష్పరాజ్, హెడ్ కానిస్టేబుల్ సంజీవులు అతి ఉత్తమ సేవల కోసం ఘన సత్కారం పొందారు. ఈ వేడుకలు రాజంపేటలో స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ అఘవన్, జిల్లా ఎస్పీ సింధు శర్మ, కామారెడ్డి ఎస్పీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.పోలీసుల సేవలను గుర్తిస్తూ, వారి కృషిని ప్రశంసిస్తూ ఈ పురస్కారాలను అందజేశారు. పురస్కార గ్రహీతలు: ఎస్ఐ పుష్పరాజ్: సమాజంలో శాంతి, భద్రతను కాపాడేందుకు అసాధారణ కృషి. హెడ్ కానిస్టేబుల్ సంజీవులు: ప్రజాసేవలో క్రమశిక్షణ, నిబద్ధతకు నిదర్శనం. ఈ సందర్భంగా ఎస్ఐ పుష్పరాజ్, హెడ్ కానిస్టేబుల్ సంజీవులు మాట్లాడుతూ, ఈ అవార్డు మా బాధ్యతను మరింత పెంచింది. భవిష్యత్తులో ప్రజల కోసం మరింత శ్రమిస్తాం, అని తెలిపారు.

## కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రాజంపేట (కామారెడ్డి) జనవరి 26 (ప్రజా జ్యోతి)** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనే శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు మహమ్మద్ ఇసాక్, షేరు చాట్ల రాజేశ్వర్, పాత శివకృష్ణమూర్తి, మైనారిటీ సెల్ అధ్యక్షులు సిరాజుద్దీన్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్లు కైలాస లక్ష్మణ్, బట్టు మోహన్, జొన్నల నర్సింలు, హరికిషన్ గౌడ్, జమీల్ పాక్, రవి ప్రసాద్, సర్వర్, సాజిద్, అతిక్, రఫిక్, దోమకొండ శ్రీనివాస్, లక్ష్మీరాజం, గజవాడ శంకరయ్య, పార్శి వెంకటేశం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళా కాంగ్రెస్ నాయకురాలు సుమ, యూత్ కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్, మైనారిటీ సెల్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై, వేడుకను ఘనవంతం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ద్వారా ప్రతి ఒక్కరూ గణతంత్ర విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు.

## గూడెం గ్రామంలో అభివృద్ధి పథకాల ప్రారంభం









**రాజంపేట (కామారెడ్డి), జనవరి 26 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలంలోని గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాల అమలుకు నాంది పలుకుతూ లబ్ధిదారులకు అభివృద్ధి పథకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జాయింట్ కలెక్టర్ విక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రధాన కార్యక్రమాలు: ఇందిరమ్మ ఇండ్లు: 178 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు.

**రైతు భరోసా పథకం:** 546 మంది రైతులకు 1124 ఎకరాల భూమిపై ?67,45,606 లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశారు.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా:**

భూమిలేని రైతు కూలీలకు 8 మంది లబ్ధిదారులకు ?12,000 చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. **రేషన్ కార్డుల పంపిణీ:**

36 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందజేయగా, 61 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించారు. ఇంకా 98 మంది వినతిపత్రాలు సమర్పించగా, అర్హులైన వారికి రేషన్ కార్డులు అందిస్తామని అధికారుల హామీ ఇచ్చారు. షబ్బీర్ అలీ ప్రసంగం: ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా పేదలకు పథకాలను అందించడంలో వెనుకడుగు వేయలేదు. మాట తప్పని, మడమ తిప్పని పార్టీగా కాంగ్రెస్ సేవ చేస్తోంది. అభివృద్ధి పనులతో ప్రతిపక్షాల విమర్శలకు సమాధానం ఇస్తున్నాం. గూడెం గ్రామం నుండి పథకాలను ప్రారంభించడం ఎంతో సంతోషకరం. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతారని నమ్మకం ఉంది, అన్నారు.

# కామారెడ్డిలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ









**రాజంపేట (కామారెడ్డి) జనవరి 26 (ప్రజా జ్యోతి)**
జిల్లాలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. తొలుత జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయం, కలెక్టరేట్ ఆవరణల్లో కూడా పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. గౌరవ వందనం, కలెక్టర్ సందేశం: కలెక్టరేట్‌లో జరిగిన ప్రధాన వేడుకలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఆపై కలెక్టర్ జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై తన సందేశాన్ని అందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు: రాజంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాన్సువాడ బీసీ హాస్టల్ విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాల్గొన్న విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలను అందజేశారు. సి.ఎం. కప్ క్రీడలు: సి.ఎం. కప్ క్రీడోత్సవాల నిర్వహణకు విరాళాలు అందించిన సఫల ఫార్మా ఇండస్ట్రీస్ ఎం.డి. పైడి ఎల్లారెడ్డి, గాయత్రి షుగర్స్ ఎం.డి. వేంకటేశ్వరరావు లను సత్కరించారు. ఆ క్రీడల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఉత్తమ ఉద్యోగుల సత్కారం: జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన పలు శాఖల ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు. ప్రముఖుల హాజరు: ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డీ. శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా అటవీ అధికారిణి నిఖిత, అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, విద్యార్థులు, అధికారులు, పలు శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## కామారెడ్డి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ



**రాజంపేట (కామారెడ్డి) జనవరి 26 (ప్రజా జ్యోతి)** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కామారెడ్డి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ప్రముఖుల హాజరు: కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి. విక్టర్, డీ. శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. వేడుకలో పాల్గొన్నవారు గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను ప్రస్తావించి దేశ సేవలో నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ, ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది, అని తెలిపారు.

## సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థుల ప్రతిభను ప్రశంసించిన కలెక్టర్







**రాజంపేట (కామారెడ్డి) జనవరి 26 (ప్రజా జ్యోతి)**
76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కామారెడ్డిలోని కళాభారతి ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు దేశభక్తి స్ఫూర్తితో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడం గర్వకారణం. ఈ కార్యక్రమాలు వారి ప్రతిభను చాటుతున్నాయి," అని అన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు: కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల విద్యార్థినీ శాస్త్రీయ నృత్య ప్రదర్శన అద్వితీయంగా ఆకట్టుకుంది. అదేవిధంగా, పాల్వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెడ్డిపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాన్సువాడ గిరిజన ఆశ్రమ పాఠశాల మహాత్మా జ్యోతిబా ఫూలే బి.సి. సంక్షేమ పాఠశాల, జంగంపల్లె కామారెడ్డి సమీకృత బాలికల సంక్షేమ వసతి గృహ విద్యార్థులుతమ నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులు తమ పాటల ద్వారా దేశభక్తిని అద్భుతంగా వివరించారు. పురస్కారాలు అందజేత: కలెక్టర్ అశిష్ సాంగ్వాన్ సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులను ప్రశంసిస్తూ వారికి జ్ఞాపికలు అందజేశారు. ప్రముఖుల హాజరు: కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి. విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇందు ప్రియ, జిల్లా అధికారులు, పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిఎసిఎస్ సొసైటీ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

### సొసైటీ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి





**రామారెడ్డి జనవరి 26 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి ఉమ్మడి మండల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ మర్రి సదాశివరెడ్డి ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగ జెండా వందన కార్యక్రమం నిర్వహించడమైనది. ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్మన్ పశు పతి, డైరెక్టర్లు భాస్కర్, నర్సవ్వ, బత్తుల రాములు, ఉమామహేశ్వర్ రావు, లక్ష్మ గౌడ్, సీఈఓ భైరయ్య, సిబ్బంది లింగమూర్తి, భైరేష్, గంగరాజు,బుస నవీన్, రాజు, నబీ, భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## పాఠశాల పిల్లలకు వస్తు సామాగ్రి అందజేత



**రామారెడ్డి జనవరి 26 (ప్రజా జ్యోతి)**రామారెడ్డి మండల కేంద్రంలోని కన్నాపూర్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన దేమే రాజకుమార్ , సాగ నవీన్ వారి తండ్రుల జ్ఞాపకార్థం పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ పదివేల రూపాయల విలువ చేసే స్టీల్ వాటర్ బాటిళ్లు,నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖలీముద్దీన్,పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాలకిషన్,గ్రామ మాజీ సర్పంచ్ రాజనర్సు, వీడిసి వైస్ చైర్మన్ కే, లింగం, బిక్షపతి, పాఠశాల ఉపాధ్యాయులు ఆది నారాయణ, అశోక్, తేజస్కర్, ప్రభ, విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ ఖాన్ పేట్‌లో ప్రభుత్వ పథకాల ప్రారంభం



**రాజంపేట (మాచారెడ్డి) జనవరి 28 (ప్రజా జ్యోతి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రైతు భరోసా, ఆత్మీయ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పథకాల ప్రారంభోత్సవం మాచారెడ్డి మండలం రాజ్ ఖాన్ పేట్ గ్రామంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, తొలుత రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రదర్శించారు. కలెక్టర్ ప్రసంగం: ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి నాలుగు పథకాలను ప్రారంభించింది. అర్హులైన లబ్ధిదారులకు పథకాల మంజూరు పత్రాలను అందజేయడం జరుగుతోంది. లబ్ధిదారులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, అని సూచించారు. లబ్ధిదారులకు పథకాల పంపిణీ: ఇందిరమ్మ ఇండ్లు: 56 మందికి మంజూరు పత్రాలు అందజేశారు. రేషన్ కార్డులు: 27 మందికి పంపిణీ చేశారు. రైతు భరోసా: 85 మందికి ఆర్థిక సాయం మంజూరు చేశారు. ఆత్మీయ రైతు భరోసా: 29 మందికి ఆర్థిక సాయం అందజేశారు. ప్రముఖుల హాజరు: ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, గృహ నిర్మాణ శాఖ పీడీ విజయపాల్ రెడ్డి, ఎంపీడీఓ నాగరాజు, తహసీల్దార్ శ్వేత, ఇతర అధికారులు, గ్రామస్థులు, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ శారద శిశు మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా





**రాజంపేట జనవరి 26 (ప్రజా జ్యోతి)**గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ శారద శిశు మందిరంలో వేడుకలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయుడు గౌరీనాథ్ గారి సేవలకు గుర్తుగా ప్రధానోపాధ్యాయుడు ఎం. పండరీనా థ్,సత్కారం చేశారు. అనంతరం పాఠశాల పౌండర్ కె. రామకృష్ణారెడ్డి, గౌరీనాథ్ గారికి బహుమతులు అందజేశారు. ప్రముఖుల హాజరు: కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, సోనిప్రియ, సుస్మిత, నవ్య, స్వప్న, సమీరా, రేణుక, స్నేహిత, సుమలత, మానస పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు: విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి నృత్యాలు, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం విద్యార్థుల ప్రతిభను వెలికితీసే కార్యక్రమంగా నిలిచింది.

## ఘనంగా మండల కేంద్రంలోని గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తాడ్వాయి జనవరి 26 ప్రజా జ్యోతి** తాడు మండల కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిపారు. తాసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం, ఐకెపి కార్యాలయం లో ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రహీముద్దీన్ ఎంపీడీవో సాజిద్ అలీ, ఎస్సై వెంకటేశ్వర్లు, ఏపీఎం మనోహర్, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## వాగ్దేవి విద్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**రామారెడ్డి జనవరి 26 (ప్రజా జ్యోతి)** జిల్లా కేంద్రంలోని వాగ్దేవి విద్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పిల్లలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బంధం రాజశేఖర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తదుపరి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధుల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని చేరుకోవటానికి తగిన కృషి చేయాలన్నారు. చదువుపట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. నైపుణ్యాలను అబివృద్ధి చేసుకుంటే వ్యక్తిగత జీవితంలో, అలాగే ఉద్యోగ రంగాల్లో మంచి అవకాశాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు











**రామారెడ్డి జనవరి 26 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు పురస్కరించుకొని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. తదుపరి ఆయా ప్రభుత్వ కార్యాలయాలలు మండల తాసిల్దార్, మండల పరిషత్ కార్యాలయం, స్థానిక పోలీస్ స్టేషన్, వ్యవసాయ శాఖ, వెటర్నరీ హాస్పిటల్, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం, స్థానిక గ్రామపంచాయతీ, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో, ప్రైవేట్ పాఠశాలలలో, యువజన సంఘాలు,కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలను నిర్వహించారు. మేధావి వర్గం మాట్లాడుతూ.. అపార త్యాగాల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని పరిపూర్ణం చేసి జాతీయ సమైక్యతను, సమగ్రతను సంరక్షిస్తూ, సౌభ్రాతృత్వాన్ని, కలబోసి రచించిన భారత రాజ్యాంగం ను రూపొందించుకోవడం జరిగిందని ఈ యొక్క అద్భుతమైన ఘట్టాన్ని రిపబ్లిక్ డే దినోత్సవంగా జరుపుకోవడం భారత దేశ పౌరులుగా మనం గర్వించదగ్గ విషయమని పలువురు ప్రసంగించారు. ఆయా శాఖలలో పనిచేసిన సిబ్బందిని ప్రశంసించారు. అదేవిధంగా మండల కేంద్రంలో తాసిల్దార్ సువర్ణ, ఎంపీడీవో కార్యాలయంలో తిరుపతిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి భాగ్యశ్రీ, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై నరేష్, వెటర్నరీ డాక్టర్ రామ చందర్, విద్యుత్ ఏఈ లక్ష్మీనరసింహ, ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపాల్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యువజన సంఘ అధ్యక్షులు, కుల సంఘాల అధ్యక్షులు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీ, జడ్పిటిసిలు, వివిధ రకాల యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు రిపబ్లిక్ దే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## సంతాయిపేట గ్రామంలో సంక్షేమ పథకాలు ప్రారంభం



**తాడ్వాయి జనవరి 26 ప్రజా జ్యోతి** తాడ్వాయి మండలంలో సంతాయిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాల అమలు కు నాంది పలుకుతూ లబ్ధిదారులకు పథకాలను ఇందిరమ్మ ఇల్లు 150 రేషన్ కార్డులు 105 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 22 రైతు భరోసా 476 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశమని ఎమ్మార్వో రహీముద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన పథకాలను అర్హులైన అందరికీ అందిస్తామని తెలిపారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రజలకు అందేలా చూస్తామని, లబ్ధిదారులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిపాలన అధికారి రాజారాం, ఎమ్మార్వో రహీముద్దీన్ ,ఎంపీడీవో సాజిద్ ఆలీ, మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, వ్యవసాయ అధికారి నరసింహులు, ఎస్సై వెంకటేశ్వర్లు, రాజు పంతులు, ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభం

### -ప్రారంభించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



**నాగిరెడ్డిపేట్,జనవరి26(ప్రజాజ్యోతి):**
పండుగ వాతావరణంలో ప్రజలందరితో కలిసి ప్రజా పాలన పథకాలను ప్రారంభించుకుంటున్నామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలకు అట్టాహాసంగా ప్రారంభించిందని అందులో భాగంగా ఆదివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని అచ్చాయిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన నాలుగు పథకాలను గణతంత్ర దినోత్సవంగా ప్రారంభించిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని వారు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ పాలనలో ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన తెలిపారు. నాగిరెడ్డిపేట్ మండలంలో ఆదర్శ గ్రామంగా అచ్చుయిపల్లి గ్రామంను ఎంచుకొని లబ్ధిదారులకు ప్రభుత్వ%శీ% మంజూరు చేసిన పథకాల పత్రాలను ఎమ్మెల్యే అందించారు. ఈ గ్రామంలో 105 మంది రైతులకు రైతు భరోసాను,భూమిలేని నిరుపేదలకు ఆత్మీయ భరోసాను 03 మంది ,22 మందికి నూతన ఆహార భద్రత రేషన్ కార్డులను,148 మందికి ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మన్నే ప్రభాకర్,మండల ప్రత్యేక అధికారి రత్నం,తహశీల్దార్ శ్రీనివాస్ రావు,ఎంపీడీవో ప్రభాకర్ చారి,ఏవో సాయికిరణ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు రజిత వెంకట్ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామచంద్ర రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య నాయకులు కార్యకర్తలు,ప్రజలు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.



# వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తాడ్వాయి జనవరి 26 ప్రజా జ్యోతి** తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలో వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు. బస్టాండ్ ప్రాంతంలో బసవేశ్వర విగ్రహం వద్ద వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సంఘ సభ్యులు పాల్గొన్నారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ,శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద , ఇందిరమ్మ విగ్రహం వద్ద, బిజెపి నాయకులు, రెడ్డి సంఘం ఆధ్వర్యంలో, యువజన సంఘాల ఆధ్వర్యంలో,ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో, కుల సంఘాల ఆధ్వర్యంలో, గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు.



# ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం



**- స్పాన్సర్ గా సప్పటి సంజీవరెడ్డి**

**- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి**

**తాడ్వాయి జనవరి 26 ప్రజా జ్యోతి** చిట్యాల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా యువజన సంఘాలకు ఆటలు నిర్వహించడం జరిగింది . పాటలలో గెలుపొందిన వారికి గణతంత్ర దినోత్సవం రోజున మనీ ప్రైస్ ఇవ్వడం జరిగింది. మనీ ప్రైస్ స్పాన్సర్ గా సప్పటి సంజీవరెడ్డి కబడ్డీలో గెలుపొందిన వారికి ఫస్ట్ ప్రైస్ హిందూ సేనకు 2500 , సెకండ్ ప్రైస్ యంగ్ స్టార్ 1250 రూపాయల మనీ ప్రైస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ యువకులకు ఆటలతో జ్ఞానం పెరుగుతుందని మానసిక ఒత్తిడి దూరమవుతుందని తెలిపారు. వాలీబాల్ గెలుపొందిన రెండు టీం లకు ఫస్ట్ ప్రైస్ , సెకండ్ ప్రైజ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజు రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు.

# ఆరోగ్య కేంద్రంలో ఘనంగా జెండా ఆవిష్కరణ

**- మండల వైద్యాధికారి సురేష్**

**రామారెడ్డి జనవరి 26 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి సురేష్ జాతీయ పతాక ఆవిష్కరణ ఎగురవేసి వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి అంబేద్కర్ యొక్క ఆశయ సాధరాలను, సిద్ధాంతాలను, రాజ్యాంగం అమలు గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నాగిరెడ్డిపేట్, జనవరి 26(ప్రజాజ్యోతి):** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం నాగిరెడ్డిపేట మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలు,కళాశాలలు, యువజన సంఘాలు,కుల సంఘాల,రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై మల్లారెడ్డి,ఎంపీడీవో కార్యాలయంలో ప్రభాకర్ చారీ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి సాయి కిరణ్ ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత పరిపాలనకు సులువుగా ఉండేందుకు రాజ్యాంగాన్ని రచించి అమల్లోకి తెచ్చిన రోజునే గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. ఇందుకోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ఓ కమిటీని ఏర్పాటు చేసి రాజ్యాంగాన్ని రచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. :



# తాడ్వాయి గురుకుల పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





**తాడ్వాయి జనవరి 26 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని గురుకుల బాలికల పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలికలు సాంస్కృతిక , దేశభక్తి,నృత్య ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాణి, ప్రిన్సిపాల్ సురేఖ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సైనిక విమానాల్లో గెంటేస్తారా?

**అక్రమ వలసదారులతో అమెరికా పంపిన రెండు విమానాలను తిరస్కరించిన కొలంబియా**

**గ్వాటెమాలకు.. రెండు విమానాల్లో 160 మంది**

**డీపోర్టేషన్‌కు మిలటరీ విమానాలు వాడడం అమెరికా చరిత్రలో ఇదే మొదటిసారి**



సైనిక విమానాలపై మెక్సికో అభ్యంతరం నేపథ్యంలో ఇమ్మిగ్రేషన్ విమానాల్లో తరలింపు

న్యూయార్క్: అనుమతి లేకుండా తమ దేశంలో అక్రమంగా నివసించేవారిని వెళ్లగొట్టడం అమెరికా చాలాకాలంగా చేస్తున్న పనే! డీపోర్టేషన్ పేరుతో ఏటా లక్షలాది మందిని పంపించేస్తుంటుంది. కానీ.. ఇప్పుడు ట్రంప్ సర్కారు అక్రమ వలసదారులను ఆగమేఘాల మీద పంపించడానికి సైనిక విమానాలను వాడుతుండడం, అదీ అత్యంత అమానవీయంగా వారి కాళ్లు, చేతులను గొలుసులతో కట్టేసి పంపిస్తుండడంపై లాటిన్ అమెరికన్ దేశాలు మండిపడుతున్నాయి. రెండురోజుల క్రితం మెక్సికోకు ఇలాగే సైనిక విమానాల్లో కొందరిని డీపోర్ట్ చేయబోతే.. ఆ దేశం అంగీకరించలేదు. దీంతో గత్యంతరం లేక వారిని అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు చెందిన 'ఎయిర్ ఆపరేషన్స్' విభాగానికి చెందిన నాలుగు విమానాల్లో పంపించింది. తాజాగా కొలంబియా దేశం కూడా.. తమ దేశానికి అమెరికా పంపిన రెండు సైనికవిమానాలను తిరగ్గొట్టింది. వలసదారులను అమెరికా ప్రభుత్వం నేరగాళ్లలా చూస్తోందంటూ కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో మండిపడ్డారు. తమ దేశానికి చెందిన వలసదారులను అమెరికా పౌరవిమానాల్లో పంపితే స్వాగతిస్తామని.. ట్రంప్ సర్కారు వారిని మర్యాదతో, గౌరవంతో చూడాలని ఆయన ట్వీట్ చేశారు.

అటు బ్రెజిల్ విదేశాంగ శాఖ కూడా.. వలసదారుల చేతులు, కాళ్లకు గొలుసులు వేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. నిజానికి అమెరికా చరిత్రలో ఇలా మాస్ డీపోర్టేషన్‌కు మిలటరీ ఎయిర్‌క్రాఫ్టును వాడడం ఇదే మొదటిసారి. గురువారం నుంచి ఆ ప్రక్రియను చేపట్టిన ఆ దేశ ఇమ్మిగ్రేషన్ విభాగం.. ఇప్పటికి ఆరు విమానాల్లో అక్రమవలసదారులను దేశం నుంచి గెంటేసింది. ఒక్కో సైనిక విమానంలో ఎనభై మంది చొప్పున... రెండు విమానాల్లో 160 మందిని, వారి చేతులు, కాళ్లకు గొలుసులు కట్టి గ్వాటెమాలాకు విమానాల్లో పంపింది. మెక్సికో నుంచి వచ్చి అమెరికాలో తీవ్ర నేరాలకు పాల్పడినవారిని మరో నాలుగు సైనిక విమానాల్లో పంపాలని భావించింది. కానీ.. మెక్సికో అభ్యంతరం చెప్పడంతో వారిని మాత్రం ఇమ్మిగ్రేషన్ విభాగానికి చెందిన ఎయిర్ ఆపరేషన్స్ (ఏఐవో) విమానాల్లో డీపోర్ట్ చేసింది. కాగా, ట్రంప్ చేపట్టిన మాస్ డీపోర్టేషన్‌లో ఇంకా మనోళ్ల వంతు రాలేదుగానీ.. అమెరికా కస్టమ్స్ అండ్ ఇమ్మిగ్రేషణ్ గణాంకాల ప్రకారం.. 2019 నుంచి 2024 వరకు 6,395 మంది భారతీయులను డిపోర్ట్ చేశారు.